ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.05.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలో ఈరోజు జరిగే నీతి ఆయోగ్ పదవ పాలక మండలి సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

3. 2014లో 74 ఉన్న మన విమానాశ్రయాల సంఖ్య ఈనాడు 160కి చేరుకుందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వివరించారు.

4. ఐపీఎల్ టీ 20 క్రికెట్‌లో గత రాత్రి లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును 42 పరుగుల తేడాతో ఓడించింది.

**PM-NITI AAYOG**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగే నీతి ఆయోగ్ పదవ పాలక మండలి సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహిస్తారు. '2047 నాటికి వికసిత్ భారత్ కోసం వికసిత్ రాష్ట్ర సాధన' అనే ఇతివృత్తంతో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్,

CEO, సభ్యులు, పాల్గొంటారు. " అభివృద్ధి సాధనలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించడానికి, మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో రాష్ట్రాల నుంచి ఏకాభిప్రాయాన్ని సాధించడానికి 10వ పాలక మండలి సమావేశం జరుగుతుంది. వాణిజ్య, వ్యాపార, పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడం, నైపుణ్యాలను పెంపొందించడం, దేశ వ్యాప్తంగా స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటి చర్యల పై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

**NSD**

**MISRI-DELEGATIONS**

ఆపరేషన్ సిందూర్ పై మన దేశ దౌత్యపరమైన ప్రచారంలో భాగంగా విదేశాలకు ఈ చర్య లక్ష్యాలను వివరించేందుకు, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి నిన్న నాలుగు బహుళ-పార్టీ ప్రతినిధి బృందాల సభ్యులకు వివరించారు. కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ , బిజెపి నాయకుడు రవిశంకర్ ప్రసాద్ , NCP-SP నాయకురాలు సుప్రియా సులే , బిజెపి నాయకుడు బైజయంత్ పాండా నేతృత్వంలోని ప్రతినిధులకు మిస్రి వివరించారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ... 1989 నుండి సరిహద్దు అవతల నుండి మన దేశంపై పాకిస్తాన్ చేస్తున్న ఉగ్రదాడులను వివరిస్తామని అన్నారు. భవిష్యత్తులో ఈ ఉగ్రవాద దాడులను ఎలా ఎదుర్కోవాలో ప్రతినిధి బృందం వివరిస్తుందని ఆయన తెలిపారు. కాగా, ఈ సమావేశం చాలా ఉపయుక్తంగా జరిగిం దని బిజెపి నాయకుడు బైజయంత్ పాండా పేర్కొన్నారు. మన దేశం ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తుందని , దాని ని ఎంత మాత్రం సహించదని, ఉగ్రవాదంపై భారతదేశం తన పోరాటాన్ని కొనసాగిస్తుందని NCP (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సులే అన్నారు.

**NSD**

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 122వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి , దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్ , కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

## NAIDU-WINGS INDIA

దేశ విమానయానం కేవలం మౌలిక సదుపాయాలు మాత్రమే కాదని , అది ఆకాంక్ష, గౌరవం, అభివృద్ధిని ప్రతిబింబిస్తుందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన వింగ్స్ ఇండియా 2026 ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో విమానయాన రంగంలో అపారమైన వృద్ధిని సాధించామని, 2014లో 74 ఉన్న మన విమానాశ్రయాల సంఖ్య ఈనాడు 160కి చేరుకుందని మంత్రి వివరించారు. దేశ విమానాల సముదాయం దాదాపు రెట్టింపు అయిందని, ప్రభుత్వం 1,700 కొత్త విమానాలకు ఆర్డర్ చేసిందని, ఈ సంఖ్య 2047 నాటికి 3,500కు చేరుకోవాలని లక్ష్యంగా ఉన్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

**NSD**

## REV. GADKARI - GOA - TWIN TOWERS

గోవా పర్యాటక, మౌలిక సదుపాయాలకు పెద్ద ఊతం ఇస్తూ , కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ న్యూ జువారీ వంతెన పైన 270 కోట్ల రూపాయల విలువైన అబ్జర్వేటరీ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . రూపకల్పన, నిర్మాణం, ఆర్థిక సదుపాయం, నిర్వహణ,

బదలాయింపు DBFOT – పద్ధతి కింద అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టులో పారిస్‌లోని ఐఫిల్ టవర్ ప్రేరణతో ఈ జంట పోర్టుల నిర్మాణం జరుగుతుంది. ఇవి ఒక్కొక్కటి 125 మీటర్ల ఎత్తు ఉంటాయి. నిర్మాణం కోసం ఒక ప్రైవేట్ సంస్థ పూర్తిగా నిధులు సమకూర్చిన ఈ టవర్లలో రివాల్వింగ్ రెస్టారెంట్ , ఆర్ట్ గ్యాలరీ , ఆధునిక పర్యాటక సౌకర్యాలు ఉంటాయి. ఆడియో-విజువల్ డిస్ప్లేల ద్వారా గోవా సాంస్కృతిక వారసత్వం , రాష్ట్ర విముక్తి చరిత్రను ప్రదర్శిస్తారని గడ్కరీ అన్నారు. గోవాలో హైవే ప్రాజెక్టుల కోసం 33 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు గడ్కరీ వివరించారు.

NSD

**NADDA-FERTILIZER**

రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ఎరువులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చూసేందుకు కేంద్ర రసాయన, ఎరువుల మంత్రి జెపి నడ్డా నిన్న ప్రధాన ఎరువుల కంపెనీల సిఎండిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో , సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి , ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి , రైతులకు మద్దతు ఇవ్వడానికి , దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సకాలంలో పంపిణీని ప్రోత్సహించడానికి గల మార్గాలపై మంత్రి చర్చించారు. ముందస్తు ప్రణాళిక, సమన్వయం ద్వారా రైతుల అవసరాలు, వ్యవసాయ వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జెపి నడ్డా అన్నారు.

**NSD**

**SC - CADRE REVIEW**

ITBP, BSF, CRPF, CISF, SSB తో సహా అన్ని కేంద్ర సాయుధ పోలీసు దళాల (CAPF)లో ఆరు నెలల్లోపు కేడర్ సమీక్ష జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సమీక్ష మొదట 2021కి జరగాల్సి ఉంది కానీ ఆలస్యం అయింది. కేడర్ సమీక్ష , ప్రస్తుత సర్వీస్ నియమాలు , నియామక నిబంధనల సమీక్షకు సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి తీసుకున్న చర్యల నివేదిక అందిన మూడు నెలల్లోపు తగిన నిర్ణయం తీసుకోవాలని

న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా , ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖను ఆదేశించింది. నాన్ ఫంక్షనల్ ఫైనాన్షియల్ అప్‌గ్రేడేషన్, కేడర్ సమీక్ష, పునర్నిర్మాణం, IPS అధికారుల డిప్యుటేషన్‌ను తొలగించడానికి నియామక నిబంధనల సవరణ కోరుతూ దాఖలైన పిటిషన్లపై కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

**NSD**

IMD

ఈరోజు కేరళ , దక్షిణ కొంకణ్ , కోస్టల్ , ఘాట్ కర్ణాటక , మధ్య మహారాష్ట్ర , గోవా , పశ్చిమ రాజస్థాన్‌లలో భారీ వర్షాల పట్ల భారత వాతావరణ శాఖ అత్యంత అప్రమత్తం – రెడ్ అలర్ట్ జారీ చేసింది. తమిళనాడు , కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ , బీహార్, అస్సాంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలకు ఐఎమ్‌డి ఈనాడు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే 2 నుండి 3 రోజుల్లో కేరళ , మాహే, కోస్టల్ కర్ణాటకలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ సంస్థ సూచించింది.

NSD

**US - HARVARD UNIVERSITY**

అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల కు ప్రవేశం కల్పించకుండా నిరోధించేందుకు హార్వర్డ్ విశ్వవిద్యాలయం సర్టిఫికేషన్‌ను రద్దు చేస్తూ ట్రంప్ పరిపాలన జారీ చేసిన ఉత్తర్వును మసాచుసెట్స్ రాష్ట్రంలోని కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ఐవీ లీగ్ పాఠశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాడి తీవ్రతరం కావడంతో , డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (DHS) హార్వర్డ్ సర్టిఫికేషన్‌ను రద్దు చేసిన నేపధ్యంలో కోర్టు ఈ ఉత్తర్వు చేసింది . హార్వర్డ్‌లో 780 మంది భారతీయ విద్యార్థులు , స్కాలర్లు ఉన్నారని అంచనా. హార్వర్డ్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు అలాన్ ఎం. గార్బర్ కళాశాల సంఘానికి రాసిన లేఖలో ట్రంప్ ప్రభుత్వ చట్టవిరుద్ధమైన చర్యను ఖండిస్తున్నట్లు తెలిపారు. కాగా, ట్రంప్ పరిపాలన

విశ్వవిద్యాలయానికి అన్ని నిధులను నిలిపివేసింది . పాలస్తీనా అనుకూల నిరసనలు , యూదు విద్యార్థులపై దాడులు నిర్వహించడంపై విశ్వ విద్యాలయం పన్ను మినహాయింపు హోదాను ఉపసంహరించాలని ట్రంప్ ప్రభుత్వం ఆదేశించింది.

**NSD**

**MISS WORLD:**

హైదరాబాదులో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలో భాగంగా పోటీదారులు ముఖాముఖి పోటీలో నిన్న వారు తమ వాక్చతుర్యం , సామాజిక దార్శనికతను ప్రదర్శించారు. ముఖాముఖి పోటీలో మిస్ వేల్స్, మిస్ తుర్కియే, మిస్ ట్రినిటాడ్ టొబాగో, మిస్ జాంబియాలు కాంటినెంటల్ విజేతలుగా ప్రకటించారు. మిస్ వరల్డ్ పోటీల్లో కీలక ఘట్టమైన ముఖాముఖి చర్చలో ముఖ్యమైన సామాజిక అంశాలపై అభిప్రాయాలను వినిపించేందుకు ఇది వేదికగా నిలిచింది.

MSL

## NEERAJ CHOPRA - JANUSZ KUSOCINSKI

భారత మేటి జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా పోలాండ్‌లోని చోర్జోవ్‌లో జరిగిన 2025 జానస్జ్ కుసోసిన్స్కి మెమోరియల్ పోటీలలో రజత పతకం గెలుచుకున్నాడు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన చోప్రా ఈ పోటీలో తన ఆరవ , చివరి ప్రయత్నంలో 84.14 మీటర్లు అత్యధిక దూరం జావెలిన్ విసిరి రజతం సాధించారు.

**NSD**

## IPL T20 CRICKET

ఐపీఎల్ టీ 20 క్రికెట్‌లో గత రాత్రి లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును 42 పరుగుల తేడాతో ఓడించింది. 232 పరుగుల లక్ష్యం తో బ్యాటింగ్ చేపట్టిన ఆర్‌సిబి 19.5 ఓవర్లలో 189 పరుగులకే ఆలౌట్ అయింది. సన్‌రైజర్స్ జట్టు కెప్టెన్ పాట్ కమ్మిన్స్ 3 వికెట్లు పడగొట్టగా , ఎషాన్ మలింగ రెండు వికెట్లు పడగొట్టారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 231 పరుగుల భారీ స్కోరు చేసింది. కిషన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. కాగా, ఈరోజు సాయంత్రం 7.30 గంటలకు జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో ఆడుతుంది.

**NSD**

**PM-NITI AAYOG**

Prime Minister Narendra Modi will chair the tenth Governing Council Meeting of NITI Aayog in New Delhi today. This year's theme is Viksit Rajya for Viksit Bharat @ 2047. The Governing Council meeting will discuss the approach on Viksit Rajya for Viksit Bharat @ 2047. The 10th Governing Council Meeting will be attended by Chief Ministers and Lieutenant Governors of States and Union Territories, Union Ministers, and the Vice Chairman, Members and the CEO of NITI Aayog. The 10th Governing Council meeting will provide a unique platform to deliberate on development challenges faced by the country and build consensus on states’ role in making India a developed nation. Measures for promoting entrepreneurship, enhancing skilling, and creating sustainable employment opportunities across the country, will also be deliberated in the meeting.

**S N DAS::            NP-I            23.05.2025**

**MISRI-DELEGATIONS**

Foreign Secretary Vikram Misri today briefed the members of the four multi-party delegations as part of India’s diplomatic outreach on Operation Sindoor. Mr. Misri briefed delegations led by Congress leader Shashi Tharoor, BJP leader Ravi Shankar Prasad, NCP-SP leader Supriya Sule and BJP leader Baijayant Panda. After the briefing, Congress MP Shashi Tharoor said, India is going to communicate to all external interlocutors, the horrendous terrorism to which India has been subject to

since 1989 from across the border. He said, delegation will explain what exactly is happening with India and how to deal with these terrorist attacks in the future.

**(S/B- Shashi Tharoor)**

**https://x.com/ANI/status/1925922058241786358**

BJP leader Baijayant Panda termed the briefing very fruitful. He said, the unity which was seen across the spectrum in India is very vital and there is an understanding and a commitment to take the country's message to the world.

**(S/B- Baijayant Panda)**

**https://x.com/ANI/status/1925930591431651660**

NCP (Sharad Pawar) MP Supriya Sule said, India is against terrorism and has zero tolerance towards it. She said, India will continue its fight against terrorism.

**(S/B- Supriya Sule)**

**https://x.com/ANI/status/1925923737834037264**

**<><><> BHUPENDRA/2150 HRS**

**S N DAS:MS NP-I 23.05.2025**

**NAIDU-WINGS INDIA**

Union Civil Aviation Minister Kinjarapu Ram Mohan Naidu has said that the country's aviation is not merely infrastructure but it embodies aspiration, dignity, and development. Addressing the curtain raiser of Wings India 2026 in New Delhi today, the Minister highlighted that under the leadership of Prime Minister Narendra Modi the country has seen a tremendous growth in the aviation sector with numbers of airports in the country reaching 160 from 74 in 2014. He added that India’s aircraft fleet has nearly doubled, with 1 thousand 7 hundred new aircraft on order, aiming to reach 3 thousand 5 hundred by 2047.

Mr. Naidu added that domestic flights have also surged from 6 lakh annually in 2014 to 11 lakh today, while Delhi Airport has become the world’s 9th busiest, serving over seven crore 70 lakh passengers annually. The Minister expressed confidence that in the coming twenty years, 200 new airports are going to be operational in the country and India is going to become the third largest drone market globally by 2030. He urged

everyone to join Wings India 2026 including students and aviation enthusiasts and women to lead the revolutionary growth of India's aviation sector. Mr. Naidu also invited leaders of the global aviation sector to participate in the event.

Wings India 2026- Asia's largest trade fair and conference for civil aviation, is scheduled to be held from the 28th to the 31st of January, next year at Hyderabad's Begumpet Airport. Key programs of the event include Global Ministerial Conference, CEOs' Forum, B2B/B2G meetings, awards ceremony, exhibition, static display, and demonstration flights. Over 2 thousand business delegates, 7 thousand 5 hundred business visitors, and more than 1 lakh general visitors are expected to attend, with over 175 exhibitors participating. Focus areas of this edition will be advanced mobility and aircraft component manufacturing. The theme for Wings India 2026 is Indian aviation: Paving the future - From design to deployment, Manufacturing to maintenance, Inclusivity to Innovation and Safety to sustainability.

**<><>PRIYA/0150 HRS**

**VISHNU:DIVYA MP-I 24.05.2025**

**REV. GADKARI - GOA - TWIN TOWERS**

In a major boost to Goa's tourism and infrastructure landscape, Union Minister Nitin Gadkari has laid the foundation stone **for the Observatory Towers, worth over 270 crore rupees,** atop the New Zuari Bridge. The project, to be developed under the DBFOT (Design, Build, Finance, Operate, and Transfer) model, will feature twin towers inspired by the Eiffel Tower in Paris, each standing 125 metres tall. Fully funded by a private firm, the towers will house a revolving restaurant, an art gallery, and modern tourist facilities. Mr. Gadkari recommended involving local architects in designing the viewing galleries to showcase Goa's cultural heritage and liberation history through engaging audio-visual displays.

Mr. Gadkari also highlighted that 33 thousand crore rupees has been allocated for highway projescts in Goa. He confirmed that the long-pending Mumbai-Goa Highway will be completed by the end of June, with operations beginning within 3 to 4 months. The Union Minister further said that a ring road project **worth over 12 thousand crore rupees** is also under consideration. Expected to be completed in five years, the Observatory Towers are set to become a global tourist attraction, creating jobs and boosting the local economy through tourism, hospitality, and

infrastructure development.

**<><><> MAHESH CHOPADE/PANAJI/MAIL/0517 HRS**

**S N DAS::MS NP-I 23.05.2025**

**NADDA-FERTILIZER**

Chemical and Fertilizer Minister JP Nadda today chaired a meeting with CMDs of major fertilizer companies to ensure uninterrupted availability of fertilizer for the upcoming Kharif season. During the meeting, the Minister discussed ways to strengthen supply chains, enhance production capacity, and promote timely distribution to support farmers and boost agricultural productivity across the nation. He said the government is committed to prioritizing farmers’ needs and agricultural growth through proactive planning and coordination.

**<><><> BHUPENDRA/2210 HRS**

**VISHNU MP-I 24.05.2025**

**SC - CADRE REVIEW**

The Supreme Court has directed cadre review in all the Central Armed Police Forces (CAPFs), including ITBP, BSF, CRPF, CISF and SSB, within six months. The review was originally scheduled for 2021 but has been delayed. A bench of Justices Abhay S Oka and Ujjal Bhuyan directed the Department of Personnel and Training to take an appropriate decision within three months of receipt of the action taken report from the Ministry of Home Affairs regarding cadre review and review of existing service rules and recruitment rules. The court's direction came on a batch of pleas seeking Non Functional Financial Upgradation, cadre review and restructuring and amendment of recruitment rules to eliminate IPS deputation. The court said the role of CAPFs is crucial for maintaining security at the borders of the country as well as for discharging internal security duties. It said there are various issues connected with the deployment of CAPFs, including coordinating with the state governments and the state police force.

**<><><> SANJEEV/ NET/0532/HRS**

**VISHNU DP-I 23.05.2025**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued red alert for heavy rainfall over Kerela, South Konkan, Coastal and Ghat Karnataka,

Madhya Maharashtra, Goa and West Rajasthan today. The IMD has also issued orange alert for heavy rainfall over parts of Tamil Nadu, Karnataka, Gujarat, Rajasthan, Maharshtra, Madhya Pradesh, Chhattisgarh, Uttarakhand, Himachal Pradesh, Bihar and Assam today. The weather agency has predicted extremely heavy rainfall over Kerala, Mahe and Coastal Karnataka during the next 2 to 3 days. Meanwhile, heavy to very heavy rainfall is expected over Madhya Maharashtra, Gujarat, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana during the next 3 to 4 days. Light rain to light rain with thunderstorm, lighting and gusty winds will be present over Delhi and adjoining NCR. Meanwhile, heat wave conditions will likely prevail in isolated pockets of Jammu and East Rajasthan during for the next two days. Maximum temperatures will also rise by 2 to 4 degrees Celsius over Northwest India during till tomorrow.

**<><>ADARSH/0647 HRS**

**VISHNU MP-II 24.05.2025**

**US - HARVARD UNIVERSITY**

A US court in the state of Massachusetts temporarily blocked the Trump administration's order revoking Harvard University's certification to enroll international students. The court's decision came a day after the Department of Homeland Security (DHS) cancelled Harvard's certification to use Student and Exchange Visitor Information System in an escalation of US President Donald Trump's attack on the Ivy League school. The DHS decision also told the university that foreign students on its rolls must transfer to another college or lose status. There are an estimated 780 Indian students and scholars at Harvard. In a letter to the college's community, Alan M. Garber, Harvard's President, said the university condemns this unlawful and unwarranted action. He added that it imperils the futures of thousands of students and scholars across Harvard and serves as a warning to countless others at colleges and universities throughout the country who have come to America to pursue their education and fulfil their dreams. The Trump administration has suspended all funding for the University and sought to revoke its tax-exempt status over its handling of the pro-Palestine protests and attacks on Jewish students.

**<><><> SANJEEV/IANS/0506/HRS**

**VISHNU MP-II 24.05.2025**

**NEERAJ CHOPRA - JANUSZ KUSOCINSKI**

Star Indian javelin thrower Neeraj Chopra has clinched the silver medal at the 2025 Janusz Kusociński Memorial meet in Chorzów, Poland. The two-time Olympic medallist recorded a throw of 84.14 metres in challenging conditions on his sixth and final attempt. This marked his 22nd consecutive top-two finish since 2021. Germany's Julian Weber won the Gold with a throw of 86.12 metres , while Anderson Peters of Grenada secured third place with a throw of 83.24 metres. Chopra's next appearance will be at the Ostrava Golden Spike meeting in the Czech Republic on June 24.

**<><><> NET/CB/0355 HRS**

**VISHNU MP-II 24.05.2025**

**IPL T20 CRICKET**

In IPL T20 Cricket, Sunrisers Hyderabad defeated Royal Challengers Bengaluru (RCB) by 42 runs at the Ekana Cricket Stadium in Lucknow last night. Chasing the target of 232, RCB were bowled out for 189 runs in 19.5 overs. They looked on course in the chase until the 14th over but suffered a dramatic collapse, losing their last seven wickets for just 16 runs. For Sunrisers, skipper Pat Cummins claimed 3 wickets, while Eshan Malinga took two. Earlier after being put into bat first, Sunrisers posted a mammoth total of 231 for six in the stipulated 20 overs. Ishan Kishan scored an unbeaten 94 runs off just 48 balls for Hyderabad, while while Romario Shepherd picked up 2 wickets for Bengaluru. Kishan was named Player of the Match. Today, Punjab Kings will take on Delhi Capitals at the Sawai Mansingh Stadium in Jaipur at 7.30 pm. The match holds no bearing on the playoff race, as both teams have already been eliminated from contention.

**<><>NET/CB/0438 HRS**